క్లుప్తంగా

వారాంతపు సంత వేలం

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీ పరిధిలో ప్రతి బుధవారం జరిగే వారం సంతలో తైబజార్ కోసం సోమవారం వేలం పాట నిర్వహించారు. తైబజార్‌ను వేలంలో వేల్పుల లింగయ్య రూ.8లక్షల 75 వేలకు పాటను దక్కించుకున్నారు. ఈ నెల 21న నిర్వహించిన గొర్రెలు, మేకల వేలం పాటలో వేల్పుల లింగయ్య రూ.6,40,000వేలకు పాడి దక్కించుకున్నారు. ఈ తైబజార్, గొర్రెల, మేకల వేలం పాట కాల పరిమితి 2025 ఏప్రిల్ 01 నుంచి 2026 మార్చి 31వరకు ఉండనుంది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

తిరుమలగిరి : మండల కేంద్రంలో సోమవారం మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డి దిలీప్, ఉపాధ్యక్షుడిగా ఆమంచి నగేష్, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి గణేష్, సహాయ కార్యదర్శిగా నగేష్, కోశాధికారిగా ఓర్సు విజయ్‌కుమార్, సలహాదారులుగా జానీ, నాగరాజు, సంతోష్, మురళి, శ్రీనివాస్, కేదారి ఎన్నికయ్యారు.

శ్రీచాంపూలాల్ జాతరలో విక్రయాలకు నేడు వేలం

చివ్వెంల : మండలంలోని పులితండాలో ఏప్రిల్ 10, 11వతేదీల్లో జరిగే గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీచాంపూలాల్ జాతరలో వివిధ వస్తువుల విక్రయాలకు మంగళవారం వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి సోమవారం తెలిపారు. ఆసక్తి గలవారు ఏదేని జాతీయ బ్యాంకు నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి పులితండా పేరుతో డీడీలు తీసి వేలంలో పాల్గొనాలని సూచించారు. తలనీలాలకు సంబంధించి రూ.20వేలు, మిఠాయిలు రూ.20వేలు, వరిపేలాలు రూ.10వేలు, కొబ్బరికాయలు రూ.10వేల చొప్పున డీడీలు తీసుకుని వేలంలో పాల్గొనాలని సూచించారు.

యాదవులు ఐక్యంగా ఉండాలి


నెల్లికంటి సత్యంను సన్మానిస్తున్న పెద్దగట్టు లింగమంతుల స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు

చివ్వెంల : యాదవులంతా ఐక్యమత్యంగా కలిసిమెలిసి విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో ముందుకు రావాలని ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్దగట్టు ఆలయ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పూర రామ్మూర్తియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహ మృతి తీరనిలోటు


మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

తిరుమలగిరి : మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో సీపీఎం నాయకుడు కటారి నర్సింహ సంతాప సభ సోమవారం నిర్వహించారు. ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హాజరై మాట్లాడారు. నర్సింహ మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సంతాప సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం, పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడం లింగయ్య, చిత్తలూరి సోమయ్య, మిట్టపల్లి లక్ష్మి, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్, తొండ గ్రామ శాఖ నాయకులు నాగులగానే వెంకన్న పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మార్కెట్ చైర్మన్ పరామర్శ

నూతనకల్ : మండలంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కేతం కృష్ణ ఖమ్మం పట్టణంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం మృతదేహాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన మల్లెబోయిన వెంకన్న దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బండపెల్లి సాగర్, గాజుల వెంకటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పశుల అశోక్ యాదవ్, సైదులు, లౌవుడ్యా శ్రీధర్, సంపత్, మోహన్‌నాయక్, మరికంటి అశోక్ తదితరులు ఉన్నారు.

నర్సరీలకు చలువ పందిళ్లు

- వేసవిలో మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు
- ప్రతిరోజు అధికారుల పర్యవేక్షణ
- మండలంలో 3లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకు


చివ్వెంలలో వననర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

చివ్వెంల : రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో పాటు వడగాలులు సైతం వీస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై నర్సరీల్లోని మొక్కలపై ముందుస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలలో ప్రత్యేకంగా వేసవి ప్రణాళికలను సిద్ధం చేసింది. ఎండవేడిమికి నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా అధికారులు నర్సరీలకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణ బాధ్యతలు పంచాయతీలకే అప్పగించారు. నర్సరీలలో పెంచే మొక్కలు ఇళ్లు, రహదారుల పక్కన, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నాటేందుకు అధికారులు ప్రణాళికలను సైతం రూపొందించారు. మండలంలో 31గ్రామ పంచాయతీల్లో నర్సరీలు ఏర్పాటు చేశారు. ఒకొక నర్సరీలో 10వేల చొప్పున 3లక్షల మొక్కలు పెంచుతున్నారు. ఈ మొక్కలను వర్షాకాలంలో నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా ఎండకు మొక్కలు వాడిపోకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశాము. అదే విధంగా మొక్కల్లోని కలుపును ఎప్పటికప్పుడు కూలీలతో తీయిస్తున్నాము. అదే విధంగా నిత్యం నీటి తడులు అందిస్తున్నాము. గతేడాది మిగిలిన కొన్ని మొక్కలు నాటేందుకు అందుబాటులో ఉన్నాయి.
– ఇరుగు నాగయ్య, ఏపీఓ, చివ్వెంల

ప్రణాళికలు సిద్ధం చేశాం

మండలంలో హరితహారం కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తాం. అన్ని నర్సరీల్లో మొక్కలు నాటి నీరందించేలా చర్యలు తీసుకుంటున్నాం. వేసవిలో వాటి రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. మండలంలో 3లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.
– సీహెచ్.సంతోష్‌కుమార్, ఎంపీడీఓ, చివ్వెంల

మత్స్యశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మత్స్య సొసైటీ సభ్యులు

భానుపురి (సూర్యాపేట) : లక్షలాది రూపాయలు లంచం తీసుకుని అక్రమంగా ఫిషింగ్ రైట్స్ ఇచ్చిన మత్స్యశాఖ జిల్లా అధికారి బి.నాగులునాయక్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సూర్యాపేట మత్స్య సహకార సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ.. సూర్యాపేట మత్స్య సహకార పారిశ్రామిక సంఘం పరిధిలో ఉమ్మడిగా ఉన్న పిల్లలమర్రి చెరువు కొంతకాలంగా వివాదంలో ఉందన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేని పిల్లలమర్రి సొసైటీ మూడేళ్లుగా చేపలు పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికారులు నిబంధనలు పాటించడంతో నిలిచిపోయిందన్నారు. ఇటీవల జిల్లాకు బదిలీ అయిన నాగులునాయక్ పిల్లలమర్రి సొసైటీ సభ్యుల వద్ద లక్షలాది రూపాయలు తీసుకుని అక్రమంగా చేపలు పట్టేందుకు అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ఈ విషయమై కోర్టుకు వెళ్లితే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, ముడుపులు తీసుకుని అక్రమంగా చేపలు పట్టేందుకు సహరించిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు అంజయ్య, జానకిరాములు, కనకయ్య, నాగయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాలకు ఆరు నెలల గడువు

సూర్యాపేటటౌన్: వివిధ నేరాల్లో, వాహనాల తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు, కార్లు తదితర వాహనాలను సంబంధిత యాజమానులు ఆరునెలల లోగా సరైన పత్రాలు సమర్పించి తీసుకెళ్లాలని ఎస్పీ నరసింహ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న 120 ద్విచక్ర వాహనాలను సరైన పత్రాలు చూపి యాజమానులు విడిపించుకోవాలని, లేకపోతే కాలం చెల్లిన వాహనాలను పాత సామానుకు, సామర్థ్యం ఉన్న వాటిని వేలానికి పంపుతామని ఆయన తెలిపారు. వాటి వివరాలను జిల్లా పోలీస్ ఫేస్‌బుక్, ఎక్స్‌లో పొందుపరుస్తామన్నారు.

విగ్రహం ఏర్పాటుకు సహకారం


ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే సామేల్

నూతనకల్ : మండలంలోని దిర్శనపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.50వేల ఆర్థిక సహకారాన్ని అందించారు. సోమవారం గ్రామానికి చెందిన నాయకులు విగ్రహ ఏర్పాటుపై ఎమ్మెల్యేను కలిసి ఆర్థిక సహాయం కోరగా తక్షణమే స్పందించి రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాడవుల లింగయ్య, సీనియర్ నాయకుడు రాచకొండ అయోధ్య, గంట మల్సూర్, మేడి నరేష్, మేడి హరికృష్ణ, జలేందర్, విజయ్, గోపయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సర్వోత్తమ్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లా సన్నాహాక సమావేశానికి హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణగౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌లతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు తమ మతోన్మాద ఎజెండాను అమలు చేయడానికి హిందుత్వ భావజాలం, మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, వేములకొండ పద్మ, ధరావత్ వీరన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మద్దిరాల : అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మండల పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వారి సొంత ట్రాక్టర్లతో జి.కొత్తపల్లి శివార్‌లోని పాలేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో దాడులు చేసి ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామన్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పాఠశాలలో సీసీ కెమెరాలు ప్రారంభం


సీసీకెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు 2002–03 సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.50వేల విలువగల నాలుగు సీసీ కెమెరాలు అందజేశారు. వాటిని స్థానిక ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు దేవాలయాలతో సమానమని, ఇటీవల కొందరు అసాంఘిక కార్యక్రమాలకు పాఠశాలలను వాడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. సీసీ కెమెరాలతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించవచ్చని, పాఠశాలలో ఏ కార్యక్రమాలు జరిగినా వెంటనే తెలిసిపోతుందన్నారు. సీసీ కెమెరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రావణ్‌కుమార్, పూర్వ విద్యార్థులు చిత్తలూరు వెంకన్న, దాసరి మల్సూర్, చల్లా శ్రీనివాసరెడ్డి, గునిగంటి అంజయ్య, యాతాకుల పరమేష్, బట్టిపల్లి వెంకన్న, రవీందర్, శోభన్‌బాబు, రాంబాబు, నవీన్‌రెడ్డి, విసవరం సురేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుకాళ్లతో గొర్రెపిల్ల జననం

నాగారం : మండలంలోని పసునూర్ గ్రామానికి చెందిన ఉప్పుల లింగమల్లు గొర్రెల మందలోని ఓ గొర్రె వింత గొర్రెపిల్లకు ఆదివారం రాత్రి జన్మనిచ్చింది. సహజంగా ఏ గొర్రెపిల్లకైనా నాలుగు కాళ్లు ఉంటాయి, కాని ఆ గొర్రెపిల్ల ఆరు కాళ్లతో జన్మించింది. ఈ వింత గొర్రెపిల్లను చూడటానికి గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. కాగా గొర్రెపిల్ల మొదట ఆరోగ్యంగానే ఉన్నా సోమవారం ఉదయం మృతి చెందిందని గొర్రెలకాపరి తెలిపారు.

చక్రయ్య కుటుంబానికి పరామర్శ

నూతనకల్: మండలంలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ్యగౌడ్ ఇటీవల హత్యకు గురయ్యాడు. సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ నాగం జయసుధ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరిపెల్లి వీరన్న, కళ్లెం కృష్ణారెడ్డి, గుగులోతు కృష్ణ, తోన్కునూరి సైదులు, బద్రీ, బద్దం ప్రశాంత్‌రెడ్డి, ఎండీ ఫదురుల్లా, నెల్లుట్ల మహేష్, జహంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ


అర్వపల్లి పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ కోరారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్యసిబ్బంది, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది

తుంగతుర్తి : క్షయరహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ లింగమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, సూపర్‌వైజర్ రసాల్బీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

తుంగతుర్తి : ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇంటింటి సర్వే చేశారు. ఈ నెల 26న సూర్యాపేటలోని కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జాజిగాల ముత్తయ్య, గోవిందాచారి, నాగయ్య, చంద్రయ్య, ముత్తయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

నాగారం : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న లింగమంతుల స్వామి ఉత్సవాల్లో, మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి వేడుకలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ప్రజల్లో ఐక్యమత్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నర్సయ్య, చాగంటి సాగర్, గిరి, విద్యాసాగర్, పాదిల హన్మంతు, లింగయ్య, కిరణ్, యాకూబ్, మహేష్, భక్తులు పాల్గొన్నారు.

కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

అర్వపల్లి : వేసవిలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ టి.గోపి కోరారు. మండలంలోని అడివెంల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఆయన సోమవారం పరిశీలించి మాట్లాడారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

నాగారం : ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న లింగమంతుల స్వామి ఉత్సవాల్లో, శాంతినగర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలతో ప్రజల్లో ఐక్యమత్యం పెంపొందుతుందన్నారు. గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, చిప్పలపల్లి చిరంజీవి, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, కన్నెబోయిన మల్లేష్, కన్నెబోయిన కుమార్, కత్తుల వెంకన్న, కన్నెబోయిన భద్రయ్య, గంట నర్సయ్య, పాక పూలమ్మ, నూక నరేష్, మురళీ, శ్రీను, యాదవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ.151 చెల్లిస్తే ఇంటివద్దకే భద్రాద్రి తలంబ్రాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : భక్తులు రూ.151 చెల్లిస్తే కార్గో ద్వారా ఇంటివద్దకే భద్రాద్రి తలంబ్రాలు చేరుస్తామని ఆర్టీసీ నల్లగొండ ఆర్ఎం జాన్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ రూపొందించిన భద్రాద్రి సీతారామచంద్రస్వామి కల్యాణ తలంబ్రాల కరపత్రాలను సోమవారం సూర్యాపేట ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆర్ఎం ఆవిష్కరించి మాట్లాడారు. ఏటా శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ కార్గోద్వారా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మహమ్మద్ జానీపాషా పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ


నామినేషన్లు దాఖలు చేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : సూర్యాపేట జిల్లా కోర్టులో ఈ నెల 29న జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారి గూడూరి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. అధ్యక్ష పోటీకి – 2 నామినేషన్లు, ఉపాధ్యక్ష పోటీకి –3 నామినేషన్లు, ప్రధాన కార్యదర్శికి –4 నామినేషన్లు, జాయింట్ సెక్రటరికి–3 నామినేషన్లు, జాయింట్ సెక్రటరికి –3 నామినేషన్లు, కోశాధికారికి –2 నామినేషన్లు, లైబ్రరీ సెక్రటరికి –3 నామినేషన్లు, గేమ్స్ అండ్ కల్చరల్‌కు –2 నామినేషన్లు, ఈసీ సభ్యులకు –11 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, డైరెక్టర్లకు సన్మానం


మార్కెట్ కార్యాలయంలో చైర్‌పర్సన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా నూతనంగా నియమితులైన ఎల్సోజు చామంతి నరేష్, డైరెక్టర్లు రాపాక సోమేష్, గాదర బోయిన ఉప్పలయ్యను సోమవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో ఎవరెస్ట్ యువత సమితి జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎవరెస్ట్ యువత సమితి వ్యవస్థాపకుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కటుకూరి ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఏమోజు రవీందర్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బాలెముల మధు, కోశాధికారి కంబాల రాములు, సహాయ కార్యదర్శి గూడూరు రాజు, దొంత యాదగిరి, జీవిత సభ్యులు, కాలు రామ్, శ్రీనివాస్, శివకుమార్, యాకయ్య, ముఖ్య సలహాదారులు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీసీకులాల ఫెడరేషన్ సమితి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కర్ణాకర్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


పెన్‌పహాడ్ : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తూముల భుజంగరావు

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలం కావడంతో మంచినీటికి ఇబ్బంది పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సురుగు నాగశంకర్, శ్రవణ్, మట్టయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి గ్రామగ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ టి.గోపి తెలిపారు. మండల పరిధిలోని అడివెంల క్రాస్‌రోడ్డు వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కూడలి వద్దకు ప్రతిరోజు అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నందున ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ సీహెచ్.ఉపేందర్, ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, యాకూబ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష


మాట్లాడుతున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : వేసవిలో పంటకాలం పూరై వరికోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్ వ్యవసాయ అధికారులు, ఏపీఎం, మహిళా సమాఖ్య సిబ్బందితో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున్న సిబ్బంది కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధం కావాలన్నారు. అందుకు తగిన ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిషా రూహి, ఏపీఎం మైసయ్య, ఏఈఓలు అనుషా, అయేషా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

నూతనకల్ : పవిత్ర రంజాన్‌మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మసీద్‌లో మాజీ కోఆప్షన్ అబ్బాస్‌అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ జహంగీర్, బొడ్డుపల్లి అంజయ్య, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషిచేయాలి

నూతనకల్ : దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో చిత్రాలు ఏర్పాటు

పెన్‌పహాడ్ : మండలంలోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోధించేందుకుగాను సోమవారం ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల గోడలపై చిత్రాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నరేందర్ మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో చిత్రాలు వేయించడం అభినందనీయమన్నారు.